కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 30 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 271 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పబ్బుల్లో న్యూ ఇయర్ వేడుకలకు పోలీసుల ఆంక్షలు



2

## నుమాయిష్‌కు సర్వం సిద్ధం




2

# కేటీఆర్‌పై కోపంతో ట్రిబుల్ ఆర్‌పై విచారణ కోరిన హరీష్

### ఈ ఫార్ములా రేసుతో పాటు ఓఆర్ఆర్ ఎపిసోడ్‌లో జైలు తప్పదన్న మంత్రి కోమటిరెడ్డి



- హరీష్ రావు కోరిక మేరకు ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్ళపై విచారణ
- ట్రిబుల్ ఆర్ నార్త్ టెండర్ ప్రక్రియ ప్రారంభంపై రేవంత్ అభినందనలు
- టిఆర్ఎస్ కారణంగా ట్రిబుల్ ఆర్‌కు ఆరేళ్ల ఆలస్యం
- ట్రిబుల్ ఆర్ నిర్మాణ పనులు ప్రారంభం

**హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ ను ఏడు వేల కోట్లకు అమ్మిందని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. హరీష్ రావుకి మామ మీదనో, బామ్మర్ది మీద కోపం తోటి అసెంబ్లీలో విచారణకు డిమాండ్ చేశారన్నారు. సీఎం విచారణకు ఆదేశించారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఈ ఫార్ములా రేసు కేసులో ఒకరో ఇద్దరో జైలుకి పోతారని, ఓఆర్ఆర్ ఎపిసోడ్ లో కూడా జైలుకి వెళ్తారన్నారు. ట్రిబుల్ ఆర్ కు ఆరు ఏళ్లు ఆలస్యం అయ్యిందన్నారు. మంత్రి కోమటిరెడ్డి. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చామని, టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మార్చిలో ట్రిబుల్ ఆర్ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇదిలా ఉంటే, ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియకు కేంద్రం ప్రకటన చేయడం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడడంతో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ, రేవంత్ రెడ్డి చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని ప్రశంసించారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మీ సహకారం వల్ల తిరిగి ప్రారంభమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆందోళనకరంగా...
# పోలీసుల ఆత్మహత్యలు

### ఆత్మహత్య ఆలోచనలు రాకుండా పోలీసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్

- ఈ ఏడాది 1525 కిడ్నాప్, 703 దొంగతనాలు, 58 దోపిడీలు, 856 హత్యలు,
- 2945 అత్యాచార కేసుల నమోదు
- రాష్ట్రంలో 9.87 శాతం పెరిగిన క్రైమ్ రేటు
- గతేడాది 1,38,312 కేసులు కాగా ఈ ఏడాది 1,69,477
- ఈ ఏడాది 33,168 సైబర్ క్రైమ్ కేసుల నమోదు
- 43.44 శాతం పెరిగిన సైబర్ నేరాలు
- డయల్ 100కు 16,92,173 ఫిర్యాదులు
- కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసుల నమోదు
- సైబర్ నేరగాళ్ల నుంచి రూ.2.42 కోట్ల నగదును రికవరీ
- తెలంగాణ పోలీస్ వార్షిక క్రైమ్ నివేదిక విడుదల చేసిన డిజిపి



**హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పోలీసుల వరుస ఆత్మహత్యలపై స్పందించిన డీజీపీ పెరిగింది. తెలంగాణ పోలీస్ వార్షిక క్రైమ్ నివేదిక విడుదల చేశారు. రాష్ట్రంలో పోలీసుల ఆత్మహత్యలపై డీజీపీ జితేందర్ స్పందించారు. ఈ ఏడాదే కాదు, ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక కారణంతో పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. వీటికి పోలీసు శాఖ పరంగా ఎలాంటి సమస్యలు లేవని పేర్కొన్నారు. చాలాచోట్ల ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందుల కారణంగా పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కొన్ని కేసుల్లో మాత్రమే పని ఒత్తిడి కారణంగా సూసైడ్‌లు చేసుకుంటున్నారని వివరించారు. 2024 క్రైమ్ వార్షిక నివేదికను హైదరాబాద్‌లో ..మిగతా 2లో



## విమాన ప్రయాణం...
# గాలిలో దీపమేనా!

### సౌత్ కొరియాలో ప్రమాదంలో 179 మంది మృతి
### గోడను ఢీ కొట్టి పేలిపోయిన విమానం
### ల్యాండింగ్ గేర్ వైఫల్యమే కారణం

**దక్షిణ కొరియా డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** దక్షిణ కొరియా ముయాన్‌లో జెజూ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 7సి2216 విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఘటనా సమయంలో విమానంలో మొత్తం 181 మంది ఉండగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగిలిన 179 మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. విమానాశ్రయంలోని రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా ముందు ల్యాండింగ్ గేర్‌లో సాంకేతిక సమస్య తలెత్తి చక్రం తెరుచుకోలేదు. దీంతో రన్‌వేపై విమానం రాసుకుంటూ వెళ్లి ముందున్న కాంక్రీటు గోడను బలంగా ఢీకొంది. దీనితో ఇంధనం ఒక్కసారిగా మండి పేలుడు సంభవించి భారీగా మంటలు వ్యాపించాయి.

**రెండో ప్రయత్నంలో**

ప్రమాదం జరిగిన వెంటనే అక్కడకు చేరుకున్న 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు మంటలను అదుపుచేశాయి. ప్రమాదంలో విమానం మొత్తం కాలిపోగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు దక్షిణ కొరియా ప్రభుత్వం తెలిపింది. ప్రమాదానికి ముందు కూడా ఒకసారి విమానాన్ని ల్యాండ్ చేసేందుకు పైలట్ యత్నించి విఫలమైనట్లు విమానాశ్రయం అధికారులు తెలిపారు. రెండో ..మిగతా 2లో

## ఎన్ని సమస్యలున్నా రైతుభరోసా ఇచ్చి తీరుతాం

2

## కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం



**హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** కన్హా శాంతి వనంను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఇలాంటి స్కిల్స్ ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం ..మిగతా 2లో



2

## 44 రోజుల పాటు...
# మహా కుంభమేళా


### మహా కుంభమేళాకు ముస్తాబవుతున్న అయోధ్య
### బాలరాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భం.. అప్పుడే హొటళ్లు ఫుల్

### కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే
## నాపై, కేటీఆర్‌పై అక్రమ కేసులు: కవిత

2

### రాజ్యాంగంతో ప్రజలను కనెక్ట్ చేయడానికి
# కాన్‌స్టిట్యూషన్ 75 డాట్‌కామ్ వెబ్‌సైట్

### జనవరి 13న మహాకుంభ మేళా- ఐక్యతా కుంభం
#### తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లిన ఏఎన్ఆర్
#### వచ్చే ఏడాది తొలి వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్
#### మన్ కి బాత్ లో ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** భారత చలనచిత్ర రంగానికి చెందిన నలుగురు దిగ్గజాలు అక్కినేని నాగేశ్వరరావు, రాజ్ కపూర్, మహ్మద్ రఫీ, తపన్ సిన్హాను మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. దేశానికి ప్రపంచ గుర్తింపు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన సినీ ప్రముఖుల శత జయంతి వేడుకలను 2024లో జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ దిగ్గజాలు భారత చలనచిత్ర పరిశ్రమకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఏఎన్ఆర్ తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారని మోదీ కొనియాడారు. ఆయన సినిమాలు భారత సంప్రదాయాలు, విలువలను అందంగా ఆవిష్కరించాయని చెప్పారు. సినిమాల ద్వారా ..మిగతా 2లో



## కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం

మొదటి పేజీ తరువాయి...

నిర్వాహకులు సీఎంకు వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను సీఎం సందర్శించారు. అనంతరం మెడిటేషన్ సెంటర్ వద్ద మొక్కను నాటి మెడిటేషన్ హాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎమ్మెల్యే శంకరయ్య,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నుమాయిష్‌కు సర్వం సిద్ధం

హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్): ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల (నుమాయిష్)కు సర్వం సిద్ధమవుతోంది. అయితే నుమాయిష్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప దినాల కారణంగా జనవరి 1న ప్రారంభం కావాల్సిన ఈ కార్యక్రమం 3వ తేదీకి వాయిదా పడింది. వచ్చే నెల 2వ తేదీ వరకు ప్రభుత్వం సంతాప దినాలుగా ప్రకటించిందని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు. 3న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభిస్తామని చెప్పారు. దాదాపు 45 రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. 1938లో నిజాం కాలంలో మొదలయిన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు, సందర్శకులు మైదానంలో తిరిగేందుకు రోడ్లను ఏర్పాటు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. 46 రోజుల పాటు జరగనున్న ఈ ప్రదర్శనకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 వరకు టికెట్లు అందుబాటులో ఉంటాయి.



## కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే నాపై, కేటీఆర్‌పై అక్రమ కేసులు

హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే తనపైన, కేటీఆర్‌పైన అక్రమ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. నిజామాబాద్‌లో ఇవాళ జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. మాది భయపడే రక్తం కాదని, భయపెట్టే రక్తమని చెప్పారు. తాము ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు. ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. బరువు ఎత్తుకున్నోడు ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు. తాము పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లమని, గట్టిగా నిలబడుతామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

# 44 రోజుల పాటు మహా కుంభమేళా

### మహా కుంభమేళాకు ముస్తాబవుతున్న అయోధ్య
### బాలరాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భం
### అప్పుడే హొటళ్లు ఫుల్

అయోధ్య డిసెంబర్ 29 (నిఘా న్యూస్): మహా కుంభమేళా కోసం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. వచ్చే ఏడాది రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి మహా కుంభమేళా జరుగుతుండడం వల్ల అయోధ్యను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం, బాల రాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావొస్తుండటంతో పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశాలు ఉంది. అందుకే ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన ఏడాది, మహా కుంభమేళా పురస్కరించుకొని అయోధ్య నగరం అందంగా ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 44 రోజుల పాటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా కోసం అక్కడి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాకు కోట్ల మంది ప్రజలు తరలిరానున్నారు. కుంభమేళాకు వచ్చిన ప్రజలు అయోధ్య బాలరాముడి దర్శనానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. రామమందిర ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి కుంభమేళా జరుగుతుండడం వల్ల అయోధ్యలోనూ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం., బాలరాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావొస్తుండటంతో



అయోధ్యకు భారీగా భక్తులు తరలి రానున్నారు. దీంతో ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య రామ మందిర దర్శన వేళలు పెంచుతూ రామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ నిర్ణయం తీసుకుంది.

**అయోధ్య నగర అలంకరణ**

అయోధ్య నగర వీధులను రాముని చిత్రాలతో అందంగా అలంకరిస్తున్నారు. రామ చరిత మానస్‌ను గోడలపై రూపొందించారు. గుప్తర్ ఘాట్ నుంచి కొత్త ఘాట్ వరకు రామాయణ ఇతివృత్తాలను గోడలపై చిత్రాల రూపంలో రూపొందిస్తున్నారు. రాత్రి వేళలో కూడా కనిపించేలా వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు. అయోధ్యకు తరలివచ్చే భక్తుల కోసం మంచి నీటి సదుపాయన్ని ఏర్పాటు చేశారు.

అలాగే అయోధ్యలోని సూరజ్‌కుండ్‌లో లేజర్ షోను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కుంభమేళా జరుగుతోన్న అన్ని రోజులు లేజర్ షో జరుగుతుందని చెప్పారు. రామాయణ చరిత్రను హిందీ, ఇంగ్లీషు భాషలలో వీడియోల రూపంలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. కుంభమేళా కోసం వచ్చే విదేశీయులు కోసం ఆంగ్ల భాషలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. కొత్త సంవత్సరం వేళ అయోధ్య నగరం పర్యటకులతో కళకళలాడనుంది. నూతన ఏడాది వేళ పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే హొటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు స్వాగతం పలికేందుకు అంతా సిద్ధంగా ఉందని జనవరి 15 వరకు హొటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు స్థానిక హొటల్ యజమానులు చెబుతున్నారు. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే గదుల లభ్యత ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదే అదనుగా కొందరు హొటళ్ల యజమానులు ఒక్కరోజుకు10వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు వెల్లడించాయి. రాముడి ఆలయం, హనుమాన్‌గఢి, లతాచౌక్, గుప్తర్ ఘాట్, సూరజ్‌కుండ్, ఇతర ప్రఖ్యాత స్థలాల వద్ద భారీగా భద్రతా ఏర్పాటు చేసినట్లు అయోధ్య పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

**పెరగనున్న డిమాండ్**

మరోవైపు నూతన ఏడాది వస్తున్న వేళ అయోధ్యలో పువ్వులకు గిరాకీ పెరుగుతోంది. జనవరి మూడో తేదీ వరకు పూలకు గిరాకీ ఉండే అవకాశం ఉందని పూలు అమ్మేవాళ్లు చెబుతున్నారు. కొత్త ఏడాది వేళ దేశ నలుమూలల నుంచి రాముడి దర్శనానికి భక్తులు రానున్న నేపథ్యంలో పువ్వులకు డిమాండ్ పెరుగుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా బంతి పూలు, చామంతి పూలు, గులాబీ పువ్వులకు మంచి గిరాకీ ఉందని తెలిపారు.

# పబ్బుల్లో న్యూ ఇయర్ వేడుకలకు పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్): న్యూఇయర్ వేడుకులను హైదరాబాద్ సిద్ధమవుతున్నది. గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలనుకునే యువతను ఆకట్టుకునే పబ్‌లు, ఈవేంట్ ఆర్గనైజర్లు.. వివిధ ఆఫర్లతో రడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. రాత్రి ఒంటి గంట వరకు వేడుకలు ముగించుకోవాలని ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లోని 34 పబ్బుల్లో నాలుగు పబ్బులకు అనుమతి నిరాకరించారు. హాట్‌కప్, అమినేషియా, బ్రాండ్‌వే, బేబీ లాండ్ పబ్బుల్లో నూతన సంవత్సర వేడుకలకు పర్మిషన్ రద్దుచేశారు.

**అర్ధరాత్రి ఒంటి గంట వరకు అనుమతి**

ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీన అర్ధరాత్రి ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచనున్నారు. దీంతో తాగినోళ్లకు తాగినంత మందును విక్రయించే ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆయా క్లబ్‌లు, పబ్‌లకు భారీగా మద్యాన్ని తరలించారు. రాత్రి ఒంటి గంట వరకు ఈవెంట్ల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మద్యం అమ్మకాలు భారీగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. నిరుడు డిసెంబర్‌లోనే అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఆ నెల చివరి వారంలో మద్యాన్ని ఏరులుగా పారించింది.కేవలం ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 28, 29, 30, 31 తేదీల్లో సుమారు రూ.771 కోట్లకు పైగా రాష్ట్ర ఖజానాకు చేరింది. గతేడాది మూడు చివరి దినాల్లో.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 మద్యం డిపోల నుంచి 6.51 లక్షల బీర్ కేసులు, 4.80 లక్షల లిక్కర్ కేసులు అమ్ముడయ్యాయి. 2021 డిసెంబర్‌లో చివరి నాలుగు రోజుల్లో రూ.600 కోట్ల మద్యం అమ్ముడుపోగా.. 2022లో అది రూ.775 కోట్లకు చేరింది. 2023లో కేవలం చివరి మూడురోజుల్లో రూ.750 కోట్లకుపైగా మద్యం అమ్ముడైంది.

**రెండ్రోజుల్లో 1000 కోట్లు తాగించాలి..**

దసరా.. దీపావళి.. డిసెంబర్ 31.. న్యూ ఇయర్.. రాష్ట్రంలో ఆబ్కారీ



శాఖకు డబ్బుల వర్షం కురిపించే పండుగలు. ఈ సారి డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో మద్యం అమ్మకాల ద్వారా సుమారు 1,000 కోట్లు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. ఈ మేరకు నిబంధనల్లో సడలింపు ఇవ్వనున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇందుకో సంప్రతి జిల్లా, ప్రతి డివిజన్‌కు ప్రత్యేక టార్గెట్‌లు ఫిక్స్ చేసినట్టు సమాచారం. ఈ మేరకు కిందిస్థాయి సిబ్బందికి ఎక్సైజ్ ఉన్నతాధికారులు మౌఖిక అదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. లక్ష్యం వెయ్యి కోట్లు కాగా కనీసం రూ.800 కోట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. దసరాకు కూడా ఇదే తరహా ప్రణాళికలు అమలు చేయడంతో కేవలం 11 రోజుల్లోనే రూ.1300 కోట్లు వచ్చాయి. నాడు అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో.. ఈ సారి పకడ్బందీగా టార్గెట్ ఫిక్స్ చేసినట్టు తెలిసింది. శనివారం నుంచి బుధవారం లోగా ఐదు రోజుల్లో రూ.1500 కోట్లకు తగ్గకుండా తాగించాలని, ఆ స్థాయిలో ఇప్పటికే అన్ని దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్నట్టు సమాచారం.



## విమాన ప్రయాణం... గాలిలో దీపమేనా!

మొదటి పేజీ తరువాయి...

ప్రయత్నంలో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేసినట్లు తెలిపారు.

**పక్షుల గుంపు ఢీ కొట్టడమే కారణమా..?**

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి దక్షిణ కొరియా వస్తుండగా ప్రమాదం జరిగినట్లు ఆ దేశ విమానయాన శాఖ తెలిపింది. దేశంలోని అతి దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనల్లో ఇదీ ఒకటని ప్రకటించింది. విమానం ముందు చక్రం తెరుచుకోకపోవడానికి గల కారణాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపింది. పక్షుల గుంపును ఢీ కొట్టడం వల్ల ఈ సమస్య తలెత్తిందా అని అనుమానం వ్యక్తమవుతున్నాయి. ఘటనపై పలు దేశాలు విచారం వ్యక్తం చేశాయి. మృతుల కుటుంబాలకు దక్షిణ కొరియా ప్రభుత్వం సానుభూతి తెలిపింది. బాధితులకు అండగా ఉంటామని ప్రకటించింది. కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదంలో 38 మంది దుర్మరణం పాలై, వారం కూడా కాకముందే ఈ ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

## ఆందోళనకరంగా... పోలీసుల ఆత్మహత్యలు

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించిన మీడియా సమావేశంలో డీజీపీ జితేందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆత్మహత్య ఆలోచనలు రాకుండా పోలీసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గతేడాదితో పోలిస్తే 9.87 శాతం కేసులు పెరిగాయని డీజీపీ జితేందర్ తెలిపారు. గతేడాది 1,38,312 కేసులు నమోదవ్వగా ఈ ఏడాది 1,69,477 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. సైబర్ నేరాలు 43.44 శాతం పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది 33,168 సైబర్ క్రైమ్ కేసులను నమోదు చేశామని తెలిపారు. 1525 కిడ్నాప్, 703 దొంగతనాలు, 58 దోపిడీలు, 856 హత్య, 2945 అత్యాచార కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. డయల్ 100కు 16,92,173 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 142.95 కోట్ల విలువ చేసే 20 టన్నుల డ్రగ్స్‌ను సీజ్ చేశామని చెప్పారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 48 డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా సైబర్ నేరగాళ్ల నుంచి రూ.2.42 కోట్ల నగదును రికవరీ చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది 85 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ఒకటి రెండు ఘటనలు మినహా రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని అన్నారు. మేజర్ ఇన్సిడెంట్‌లు ఏమీ జరగలేదని తెలిపారు.

### రాజ్యాంగంతో ప్రజలను కనెక్ట్ చేయడానికి

# కాన్‌స్టిట్యూషన్ 75 డాట్‌కామ్ వెబ్‌సైట్

మొదటి పేజీ తరువాయి...

రాజ్ కపూర్ దేశ సాఫ్ట్ పవర్ గురించి ప్రపంచానికి తెలిసేలా చేశారని మోదీ తెలిపారు. మహ్మద్ రఫీ మాయాస్వరం ప్రతి శ్రోత హృదయాన్ని తాకుతుందని ప్రధాని అన్నారు. తపన్ సిన్హా సినిమాలు సామాజిక స్పృహ, జాతీయ సమైక్యత సందేశాన్ని అందించాయని గుర్తు చేశారు.



**మహాకుంభ మేళా- ఐక్యతా కుంభం'**

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13న ప్రారంభంకానున్న మహా కుంభమేళాను ఐక్యతా మహాకుంభంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. యావత్ దేశం ఐక్యంగా ఉండాలనే సందేశం మహాకుంభ మేళా నుంచి వెలువడాలని చెప్పారు. మహాకుంభ మేళా ప్రత్యేకత విశాలతలోనే కాదు, వైవిధ్యంలో కూడా ఉందని ప్రధాని పేర్కొన్నారు. కుంభమేళాలో తొలిసారిగా ఏఐ చాట్ బాట్‌ను ఉపయోగించనున్నట్లు తెలిపిన మోదీ మేళాకు సంబంధించిన అన్ని రకాల సమాచారం ఏఐ చాట్‌బాట్ ద్వారా 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతుందని మోదీ గుర్తుచేశారు. రాజ్యాంగం వల్లే తన జీవితంలో ఈ స్థానానికి చేరుకున్నానని, అది అందరికీ మార్గదర్శకమని ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలోని నిబంధనలు, స్ఫూర్తితో ప్రజలను కనెక్ట్ చేయడానికి కాన్‌స్టిట్యూషన్ 75 డాట్‌కామ్ అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్టు మోదీ తెలిపారు. రాజ్యాంగాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ప్రతిపక్షాలు తరచూ ఆరోపిస్తున్నాయని, వాటిని అధికారపక్షం తీవ్రంగా ఖండిస్తోందని గుర్తు చేశారు.

**'తమిళం నేర్చుకునేవారి సంఖ్య పెరుగుతోంది'**

ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా క్రీడలు, ఫిట్‌నెస్‌కు సంబంధించిన అనేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. కశ్మీర్‌లో స్కీయింగ్ నుంచి గుజరాత్‌లో గాలిపటం ఎగురవేయడం వరకు క్రీడల పట్ల ఉత్సాహం ప్రతిచోటా కనిపిస్తుందని చెప్పారు. సండే ఆన్ సైకిల్, సైక్లింగ్ ట్యూస్‌డే వంటి కార్యక్రమాలతో సైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.వచ్చే ఏడాది తొలి వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్-వేవ్స్‌ను మన దేశంలో నిర్వహించబోతున్నట్టు ప్రధాని చెప్పారు. దేశాన్ని ప్రపంచ కంటెంట్ సృష్టికి కేంద్రంగా మార్చడానికి ఈ శిఖరాగ్ర సమావేశం ఒక ముఖ్యమైన అడుగు అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన భాష తమిళమని, ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రపంచ దేశాల్లో తమిళ భాషను నేర్చుకునే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు.

# ఎన్ని సమస్యలున్నా రైతుభరోసా ఇచ్చి తీరుతాం

హైదరాబాద్ డిసెంబర్ 29 (నిఘా న్యూస్): రైతు భరోసా కోసం తెలంగాణ రైతాంగం ఎదురు చూస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సంక్రాంతి తర్వాత నిధులను జమ చేస్తామని ప్రకటించారు. దీనిపై కొంత వివాదం నడిచిన నేపథ్యంలో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి అనే అంశాలపై నలుగురు మంత్రులతో సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. సచివాలయంలో రైతు భరోసాపై మంత్రుల సబ్‌కమిటీ నేడు సమావేశమయ్యింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టు బడి ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ముం దుకు వెళు తున్నాం అని పేర్కొన్నారు. సమావేశంలో భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు మంత్రులు పలు విషయాలపై చర్చించారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా అందించిన తీరు, కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారం పైన మంత్రులు కసరత్తు చేశారు.వ్యవసాయ కమిషన్ ఏర్పాటు : రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించామన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతు నేస్తం : రైతు వేదికలను ఆధునీకీకరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని చేపట్టిందని, రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడుతుందని అన్నారు. 110 రైతు వేదికల్లో నాలుగు కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 2024-25 లో రాష్ట్రంలో లక్ష ఎకరాల పామ్ ఆయిల్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. 2023-24 ఏడాదికి గాను పామ్ ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం రూ. 133.5 కోట్లు విడుదల చేసినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌గా చెల్లిస్తుందన్నారు.



# చెట్ల పెంపకంలో పనిచేస్తున్న కూలీల వేతనం పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చెట్ల పెంపకంలో పనిచేస్తున్న కూలీలకు వేతనం పెంచాలని అలాగే కూలి దినాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో జిల్లా కన్వీనర్ గౌరయ్య ఆధ్వర్యంలో పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వాచర్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గత పది సంవత్సరాల నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నర్సరీల పెంపకం మరియు నాటిన చెట్ల సంరక్షణ చేస్తున్న వాచర్లకు ప్రత్యేకంగా జాబ్ కార్డులు లేక పోవడం మూలంగా వారు పని చేస్తున్న 100 రోజులు పూర్తి కాగా ఇతరులపై ఆధారపడి పని చేయడం మూలంగా చేసిన కష్టము చేతికి రాకపోగా ప్రతి వ్యక్తి చేసిన కష్టం వేలాది రూపాయలు చేతికందడం లేదని, అంతేగాకుండా పనిచేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురైన రోజు నుంచి ఆ కూలి కోలుకునేంతవరకు హాజరు వేయాల్సి ఉన్నా, ప్రమాదపు డబ్బు రాకపోవడం మూలంగా సొంతగా అప్పులు చేసి ఆరోగ్యాన్ని చూయించుకుంటున్నారని ఆయన అన్నారు. కాబట్టి వాచర్లుగా పనిచేస్తున్న కూలీలకు సంవత్సరం కి 250 రోజుల పని దినాలు కల్పించి ప్రభుత్వం ప్రత్యేకంగా జాబు కార్డు జారీ చేయాలని, వాచర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదానికి గురైతే ఆరోగ్యం బాగు కోసం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస సౌకర్యాల రేట్లు తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో వాచర్లుగా నిరంతరం పనిచేస్తున్న కూలీకి రోజు 600 రూపాయలు ఇవ్వాలని,ఇట్టి డబ్బులను వారానికి ఒకసారి వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కథలయ్య, మొగిలయ్య, బాల పీరు, చెన్నమ్మ, చింతలమ్మ, మన్నెమ్మ, చక్కరయ్య, నాగన్న, దస్తగిరి, ఆడెం లక్ష్మీ, సవారన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## జస్ట్ బేక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



**తుక్కుగూడ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశైలం రోడ్ ఇమామ్ గూడలో "జస్ట్ బేక్" (బేకరీ) ని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా రెడ్డి ప్రారంభించారు. జస్ట్ బేక్ యాజమాన్యం అరుణ్ రెడ్డి నాగిరెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత స్వయంశక్తితో తాము ఉపాధి పొందుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి దాయకంగా నిలుస్తూ పలువురికి ఆదర్శవంతంగా మారుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ కౌన్సిలర్లు సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రవి నాయక్, రెడ్డి గళ్ళ సుమన్ నాయకులు జిల్లెల లక్ష్మయ్య రమేష్ వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజ్, ఉప్పునూతల శ్రీనివాస్ కాద మోని ప్రభాకర్ కరుణాకర్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్రీలత, స్థానికులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు నూతన సంవత్సర వేడుకలు

### లేదంటే కఠిన చర్యలు తప్పవు: సిఐ పరుశరామ్



**ఘట్ కేసర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31వ రోజున నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే ఫామ్హౌస్, గెస్ట్ హౌస్, రిసార్ట్స్, ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు అనుమతించబడిన పరిమితిలోనే సౌండ్ సిస్టమును ఉపయోగించాలని ఘట్కేసర్ సీఐ పరుశరామ్ హెచ్చరించారు. అనుమతి లేకుండా మద్యాన్ని తీసుకురావద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని నిర్దేశించిన సమయం లోగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ పరశురాం హెచ్చరించారు.

## శబరికి బయల్దేరిన అయ్యప్ప స్వాములు



**ముధోల్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మండలంలోని బోరేగాం గ్రామం నుండి కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసిన బోరేగాం అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయల్దేరారు. ఆదివారం అంజన్న స్వామి దేవాలయం నుంచి తరలివెళ్లారు. గురుస్వాములు ధర్మరాజు సన్నిధానం గురుస్వామి, ఆధ్వర్యంలో అయ్యప్ప మాల దీక్ష పూర్తి చేసిన స్వాములు శబరి యాత్రకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా అంజన్న స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి ఇష్టమైన ఇరుముళ్లను కట్టుకున్నారు. అంతకు ముందు ఆలయంలో వెలసిన అంజన్న స్వామికి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆలయం మార్మోగింది. శబరికి బయల్దేరిన స్వాములను కుటుంబ సభ్యులు, భక్తులు పాదాబివందనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అయ్యప్ప స్వాములు తలపై ఇరుముళ్లను పెట్టుకుని మణికంఠ నామస్మరణతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ గురు స్వామి, రాజేశ్వర్ గురుస్వామి, బాలగారి శంకర్, పేరు స్వామి, కల్లెడ సాయి కన్నె స్వాములు ఉన్నారు.

## వాసవి మిత్ర మండలి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పల్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** వాసవి మిత్రమండలి మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్రమండలి అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా రెబెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిని తిరుమలేష్ గుప్తా, కోశాధికారి, గంప కృష్ణ గుప్తా, కార్య నిర్వాహక కార్యదర్శి, పెద్ది శ్రీనివాస్ గుప్తా, తరకేశ్వర్, గజ్జెల రమేష్, తాటి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, ఉప్పల ఆంజనేయులు, మిర్యాల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కి బాత్ వీక్షించిన బిజెపి నేతలు



**మనోహరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం రోజున మన్ కి బాత్ కార్యక్రమాన్ని దూరదర్శన్ లో ప్రసంగించగా ప్రసారం చేయడం జరిగింది. మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించడానికి బిజెపి నాయకులైన కాళ్లకాల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొని మోడీ వివరిస్తున్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వీక్షించారు. ఇందులో బీజేవైఎం జిల్లా నాయకులు కుమ్మరి నాగరాజు, దళిత మోర్చా జిల్లా నాయకులు వర్గంటి మురళి, కార్యకర్తలు సిద్ధు, మనీష్ లు ఉన్నారు.

## సూర్యా యూత్ క్యాలెండర్ ని ఆవిష్కరించిన బోయపల్లి



**ఘట్ కేసర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్క్ వద్ద ఆదివారం సూర్య యూత్ నూతన క్యాలెండర్ ను ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవకై ముందుకు నడవాలని సూచించారు. అనంతరం పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ సూర్య యూత్ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సూర్య యూత్ సభ్యులు అన్నోజిగూడ గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సభ్యుల క్రమశిక్షణ, వారు చేస్తున్నటువంటి పనులలో శ్రద్ధ, భక్తి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం తలపెట్టిన, మేము సైతం అని నడుము బిగించి ప్రతి పనిలో భాగస్వాములైనందుకు, సూర్య యూత్ సభ్యులందరికీ పేరునా హృదయపూర్వక ధన్యవాదాలని అన్నారు. సూర్య యూత్ ను స్థాపించిన నాటి నుండి ఇప్పటివరకు, యూత్ సభ్యులు ఎలాంటి తప్పులు, పొరపాట్లు చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంజాల భాస్కర్ గౌడ్, మాదిరెడ్డి మంగారెడ్డి, కొంతం యంరెడ్డి, జితేందర్ నాయక్, నల్లవెల్లి శివాజీ ముదిరాజ్, మట్ట రమేష్, కృష్ణ గౌడ్, అర్జున్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజు నాయక్, తిరుమల్ రెడ్డి, ఏ కృష్ణ, కె శ్రీనివాస్, అల్వాల సంతోష్, చిరంజీవి, బలరాజ్, రఘురాం రెడ్డి, నల్లవెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, రాఘవేందర్ రెడ్డి హరీష్, ప్రశాంత్ నాయక్, సంతోష్ నాయక్, యశ్వంత్, భవాని శంకర్, సాయి ప్రణత్ రెడ్డి, హరి, శివ, టోనీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**లోకేశ్వరం, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మండలంలోని మన్మద్ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీపీ భోజన్న,అన్నయ్య ఎర్ర సాయన్న కుటుంబ సభ్యులను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు.

# స్థానిక సమస్యలపై నంద్యాల ఎంపీ శబరి దృష్టి

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది భాధితులు, ప్రజల నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రాలు స్వీకరించారు. ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇల్లు, కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి వారి వ్యక్తిగత, సామూహిక, గ్రామ సమస్యలు వినతి పత్రాల ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు. జాతీయ రహదారి 167 కే భాదితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు కానాల, రైతునగరం తదితర రైతులను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల రైల్వే స్టేషన్ ముందు చిరు వ్యాపారులకు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చిరు వ్యాపార సంఘం నాయకులు తోట మద్దులు, మాదాల శ్రీనివాసులుకు ఎంపీ శబరి హామీ ఇచ్చారు. ఇలా ఎంపీ శబరి ఇంటికి వచ్చిన వారందరి వినతులు తీసుకొని కొన్ని సమస్యలు ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు సంబందిత శాఖ అధికారులకు పంపారు. దశల వారిగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీ ఇంటికి వచ్చిన భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.

## మేరు కులస్తుల క్యాలెండర్ ఆవిష్కరించిన నేతలు



**ఉప్పల్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మేరు కులస్తులకు ప్రభుత్వ పరంగా అన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేరు సంఘం రాష్ట్ర నాయకులు కె.వెంకటేష్ పేర్కొన్నారు. తెలంగాణ మేరు సంఘం చిలుకా నగర్ డివిజన్ అధ్యక్షులు వెన్ను రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను ఆదివారం పరమేశ్వర్ రెడ్డి,కె.వెంకటేష్ లు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, వెంకటేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుల సంఘాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే దేశానికే ఆదర్శమని అన్నారు. మేరు కులస్తులకు పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో మేరు కులస్తులను ప్రాదాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామగిరి గిరి,ఉపాధ్యక్షులు తాళ్ళ శ్రీధర్, మేరు సంఘం ఉప్పల్ జోన్ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్,మేరు సంఘం చిలుకా నగర్ నాయకులు నందగిరి రాజు,వెన్ను రామకృష్ణ, వొడపల్లి ఉపేందర్, రామగిరి అశోక్,రాపర్తి వేణు, అదిమూలం కరుణాకర్, రాయబరాబు వేణు గోపాల్, ఎస్.మధు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఆశయాలను నెరవేరుద్దాం

### పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**మేడిపల్లి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళు లర్పించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గణనీయమైన అభివృద్ధి పథంలో నడిపించిన దేశ అభ్యున్నతికి అత్యంత కీలకమైన పాత్ర పోషించిన మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ను స్మరించుకుంటూ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ నూతన దశకు చేరుకున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి అభివృద్ధి, స్థిరత్వాన్ని తీసుకువచ్చాయని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకాలు అని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారోజు జంగాచారి, పాలడుగు సురేందర్ రెడ్డి, జోగు సోమయ్య, కంది రంజిత్ రెడ్డి, విజయందర్ రెడ్డి, రంగన్న గౌడ్, బర్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్, గొంగిడి కృష్ణ, అదాల అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో రామప్ప విద్యార్థుల ప్రతిభ




**వరంగల్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో భాగంగా రామప్ప జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు సాఫ్ట్ బాల్ క్రీడలో శ్లేష, అఖిల బేస్ బాల్ క్రీడలో రక్షిత, సాయి చందన, వైష్ణవి, విక్రమ్, అధిత్ ఫుట్ బాల్ ఆటలో హన్సిక, అథ్లెటిక్స్ లో గాయత్రి, వెయిట్ లిఫ్టింగ్ లో వంశీ క్రిష్ణ, కబడ్డీ లో ఐశ్వర్య, సంధ్య క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28 వ తేదీనుండి నాలుగు రోజుల పాటు మెదక్ జిల్లాలో నిర్వహించబడుతున్న క్రీడల్లో పాల్గొంటారని కళాశాల డైరెక్టర్ కరుణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి,అకాడమిక్ కో ఆర్డినేటర్ వినోద్,ఎవో సతీష్ కుమార్, జోనల్ మేనేజర్ పూర్ణ చందర్ గౌడ్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలియ చేసారు.

# మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం



**వైరా, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానంచేశారు.ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా ఇబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆదూరి ప్రేమ్ కుమార్, రవికుమార్, తిరుపతయ్య, మాదినేని నాగరాణి, జి.వి.రోహన్,రఘు,గుడిమెట్లరాకేష్,బాలరాజు, ప్రశాంత్, మోదుగు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరెందర్, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా



**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తాపడి ఒకరికి గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం,గుల్బర్గా జిల్లా, షాదీపూర్ గ్రామానికి చెందిన సచిన్,లత దంపతులిద్దరూ బెంగళూరుకు వెళ్తుండగా పెబ్బేరు పట్టణంలోని జాతీయ రహదారి హైదరాబాద్ బైపాస్ దగ్గర కారు అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లింది.కారులో ప్రయాణిస్తున్న లత స్వల్పంగా గాయపడ్డారు.వెంటనే 108 అంబులెన్స్ వారికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందజేసి కర్నూలు ఆస్పత్రికి తరలించారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత తప్పనిసరి

### తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి

### మున్సిపల్ లోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**తూప్రాన్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ఓపెన్ డ్రైనేజీలు ఉండటం వలన ప్రజలకు దుర్వాసన రావడమే కాక ప్రజలకు తీవ్ర అసౌకర్యాలకు కలగడంతో పాటు దోమలు ఈగలు వివిధ కీటకాలు గృహాలలోకి రావడంతో వ్యాధులు అవకాశాలు నిండుగా ఉన్నాయని ప్రజల ఫిర్యాదు మేరకు, 8వ వార్డులో డ్రైనేజీ పైకప్పు పనులను ఆదివారం ప్రారంభించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ చేపట్టిన పనులను పరిశీలిస్తూ నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకుండా పనులను కొనసాగించాలని కాంట్రాక్టర్ కు తగు సూచనలు చేయడం జరిగింది. ఇందులో మున్సిపల్ చైర్మన్ భర్త కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, కొడిప్యాక వెంకటేశం, నరసింహ రెడ్డి, రవిగుప్త నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగిరం చేసి జిల్లాలో వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఆదివారం మరికల్ మండలంలోని అప్పంపల్లి మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మరికల్ మండలం అప్పంపల్లిలో సర్వే సిబ్బందితో మాట్లాడారు. మండలం మొత్తానికి సర్వే ఎంత శాతం నమోదైందని కలెక్టర్ ప్రశ్నించగా, 61 శాతం నమోదు అయినట్లు ఎంపీడీఓ కొండన్న కలెక్టర్ కు తెలిపారు. సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్ మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీకి వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నెలాఖరు నాటికి వంద శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీని సన్మానించిన జలీల్ పాషా



**రామంతపూర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** హబ్సిగూడ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎన్నికైన బిక్కుమళ్ల అంజయ్య గుప్తా, ఈగ అంగనేయులు, తుమ్మల దేవి రెడ్డి, గడ్డం లక్ష్మ రెడ్డి, అమరేశ్వరి గరిక రాజేశ్వరి భూసం రఘునాథ్ రెడ్డి, మధన్ గౌడ్, ఎడ్ల అంజయ్య ధర్మేందర్ నాయక్ రాఘవేందర్ లను ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎ.జలీల్ పాషా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ వెంకన్న, అర్చకులు రవి, సంతోష్ లను జలీల్ పాషా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో వెండి ఆబరణాల చోరి



**మద్దూర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉమ్మడి మద్దూరు మండలంలోని ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. స్థానిక ఎస్సై రాంమ్ లాల్ వివరాల ప్రకారం కొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న బోనమ్మ ఆలయంలో శనివారాం రాత్రి గుర్తు తెలియని దుండగులు అమ్మవారి వెండీ ఆభరణాలను గొంగతనం చేశారు.వాటి విలువ సుమారు రూ.15 వేల వరకు ఉంటుందని, గ్రామస్తుడు ఇంజమూరి బాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు యువత ఉద్యోగులు, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నేరాల నియంత్రణకు సహకరించాలని ఆయన కోరారు.

# నాగార్జున నగర్ క్యాలండర్ ఆవిష్కరణ

### కాలనీ సమస్యలకు దశలవారిగా పరిష్కారం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆదివారం కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లోని సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగార్జున కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తన సహకారం ఉంటది అన్నారు. దశల వారీగా కాలనీ అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తానన్నారు. మొదట జలమండలి పనులను ఆ తర్వాత రోడ్లను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, కంటెస్టెంట్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు నామాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి యావపురం రవి, కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.కరుణాకర్ రెడ్డి, మచ్చ మహేందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి మేడిపల్లి శ్రీశైలం, సయ్యద్ సాదిక్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎరుపుల సాయి వివేక్, సలహాదారుడు వై రమేష్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మనువాదాన్ని అమలు చేసేందుకు బిజెపి కుట్రలు

- భారత రాజ్యాంగాన్ని విమర్శించటం అంటే మహిళలను అగౌరవ పరచడమే
- ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ



**వైరా, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అంబేద్కర్ ను అగౌరపరిచేలా పార్లమెంట్లో ఒక బాధ్యతగల హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంలో మహిళా హక్కులను అవమానించినట్లే అని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశం బొంతు సమత అధ్యక్షతన బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చేనాటికి వివిధ కులాలు, వివిధ జాతులు, వివిధ మతాలు వివిధ ప్రాంతాలు, అనేక సంస్కృతులు సంప్రదాయాలతో ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు దీర్ఘకాలికంగా ముందుచూపుతో వివిధ దేశాల అనుభవాలను భారతదేశ ప్రజలను ముఖ్యంగా మహిళలు పట్ల సమానత్వాన్ని కాపాడేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం మార్చేయాలనే పద్ధతిని అవలంబించడం చాలా దుర్మార్గమని, రాజ్యాంగంలో మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలు, అభివృద్ధి కోసం పొందుపరిచిన సంస్కరణలు పాలకులు అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యం వల్లనే నేటికి మహిళలు అనేక దాడులు హింసలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయటం వల్ల ప్రజలకి ఉపయోగపడుతుందని, రాజకీయ కుట్రతో మనువాదాన్ని చొప్పించి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత మళ్లీ మనల్ని వెనక్కి తీసుకుపోయే ప్రమాద ఘంటికలు కనపడుతున్నాయని అన్నారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో భారత దేశంలో రాజకీయాధిపత్యాన్ని చలాయించాలని బిజెపి భావిస్తుందని, దేశ ప్రజలు అర్థం చేసుకొని బిజెపి తీసుకునే విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, నాయకులు బత్తుల ప్రమీల, కాంసాని మల్లికాంబ, తాటి కృష్ణకుమారి, మాడపాటి సుజాత, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మనువాద పాసిస్ట్ కార్పొరేట్ శక్తుల ప్రమాదం -వామపక్ష సామాజిక శక్తుల కర్తవ్యం
- విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న ప్రముఖులు



**విజయవాడ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తూ దేశంలోనూ రాష్ట్రంలోనూ పెట్రేగిపోతున్న భారతీయ జనతా పార్టీ దాని అనుబంధ శాఖలను, దానికి మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజల పక్షాన పోరాడవలసిన బాధ్యత వామపక్ష సామాజిక శక్తుల పట్ల ఉందని సెమినార్ లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉద్ఘాటించారు. దానికోసం ఉమ్మడి రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ (యు ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కాటం నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ఆర్.పి.ఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సిహెచ్ బాబురావు, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ తెలుగు రాష్ట్రాల కమిటీ కార్యదర్శి జే.జానకి రాములు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పోలారి, ఎం ఎల్ పి ఐ (రెడ్ ఫ్లాగ్) రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు, ఎస్ యు సి ఐ (సి) రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కే సుధీర్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం.ఎస్ నాగరాజు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ఎస్.కె.గౌస్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం.ఏ సుభాన్ లు పాల్గొని ప్రసంగించారు.

# తెలంగాణ ఆటో డీలర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అజీమ్ ఎన్నిక
- కేకేసీ ఆటో యూనియన్ చైర్మన్ కౌశల్ సమీర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఆటో డీలర్ల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తెలంగాణ ఆటో డీలర్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్(కెకెసి) చైర్మన్ కౌశల్ సమీర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అసోసియేషన్ కెకెసికి అనుబంధంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పలు యూనియన్ల నుండి కెకెసిలో చేరుతున్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అజీమ్, ప్రధాన కార్యదర్శిగా నారీ సత్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ గా షేక్ అజీజ్, జాయింట్ సెక్రటరీగా కమిసెట్టి యాదయ్య, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ మోయిన్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ ఆయుబ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మెహ్మద్ ఆసిఫ్,ముహెున్మద్ రషీద్ నుఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నియమాక ప్రతిపాధనను కెకెసి జాతీయ చైర్మన్ డాక్టర్ ఉదిత్ రాజ్ జీ ఆమోదించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, కెకెసి బలోపేతం కోసం అసోసియేషన్ నేతలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధనుర్మాస పూజలు



**అంబర్ పేట, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** అంబర్ పేట చే నెంబర్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస విశేష పూజలు ఘనంగా జరుగుతున్నాయి. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి వరకు ఈ ధనుర్మాస విశేష పూజలు కొనసాగుతాయి. ఆలయ ప్రధాన అర్చకులు కలకోట నరసింహచార్యులు నేతృత్వంలో ఈ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు తెల్లవారు జామున దేవాలయంలో గోదాదేవి అమ్మవారి కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజాధి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. ధనుర్మాస విశేష పూజలలో భాగంగా జనవరి 10వ తేదీ శుక్రవారం దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు, ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని అర్చకులు కలకోట నరసింహచార్యులు తెలిపారు. అదేవిధంగా 13వ తేదీన శ్రీ రంగనాథ గోదా కళ్యాణం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ శాశ్వత ధర్మకర్త రావి కమలాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బాకరాజు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కదురు శివరామకృష్ణ, కోశాధికారి పొడుగు సత్యనారాయణ నేత, సంయుక్త కార్యదర్శి రంగాపురం యాదగిరి గౌడ్, సభ్యులు నూనె ముంతల అంజయ్య గౌడ్, ముక్కర్ల మోహన్ యాదవ్, కుంట బాలనర్సు గంగపుత్రల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# అందుబాటులోకి 108 వైద్య సేవలు

### పూడూరు, దోమ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనాలు

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. పరిగి పట్టణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నూతన 108 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 వాహన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనాలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలను అనుసరించి 108 వాహనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, డాక్టర్ దేవిక, 108 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానానికి 73 బస్తాల వడ్లు విరాళం


### వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం కోసం వితరణ



**బెల్లంకొండ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో మే నెలలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్చు ఆనంద్ బాబు 73 వడ్ల బస్తాలు విరాళంగా గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. గత సంవత్సరం జరిగిన అన్నదాన కార్యక్రమానికి 52 వడ్ల బస్తాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, వడ్డెర సంఘం ప్రెసిడెంట్ ఓర్చులక్ష్మయ్య, సంఘ కమిటీ క్యాషియర్ బత్తుల శ్రీను, ఓర్చు బ్రహ్మయ్య, తాలురి లక్ష్మణరావు,ఓర్చు నాగేష్ ఉప్పు శ్రీను,ఓర్చు ఏటూరు కెమెరా అచ్చయ్య, పూర్తి శ్రీను వత్తుల నాగరాజు గుంజ శివయ్య ఓర్చు రాంబాబు చెరుకుపల్లి శ్రీనివాసరావు గాలం నరసింహరావు, కొడవటి దయానందం, తిరుమల అంకాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సాహిత్య పుస్తకాలను ఆవిష్కరించిన డీహెచ్ఏటీ

### ఘనంగా 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్




**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డీ.హెచ్.ఏ.టీ) 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో తన తాజా మూడు పుస్తకాలు డాక్టర్ మంగరి రాజేంద్ర(జిమ్బో) రచించిన 'కోర్టు తీర్పులో సాహిత్య మెరుపులు, డా.ఎమని శివనాగిరెడ్డి రచించిన 'తెలంగాణ శిథిలాలు–వ్యథాభరిత కథనాలు', రామోజు హరగోపాల్ రచించిన 'తెలంగాణ చరిత్ర తొవ్వల్లో'లను ఎన్‌టిఆర్ స్టేడియంలో 'సాదిక్ అలీ స్టేజ్' వద్ద ఆదివారం విడుదల చేసింది. ఈ పుస్తకాలు తెలంగాణ సాహిత్యం, చరిత్ర, సంస్కృతిని విశదీకరిస్తూ, పాఠకుల మనసులను ఆకట్టుకునేలా రూపొందించబడ్డాయి. డీఏటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ స్వాగతం పలికి పుస్తకాల్లోని చారిత్రక అంశాలను వివరించారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ(బీఆర్ ఏయూ) వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రముఖ ఎడిటర్ కె.రామచంద్రమూర్తి హాజరయ్యారు. విశ్రాంత న్యాయమూర్తి డా.మంగరి రాజేంద్ర (జింబో), రచయితలు బీవీ భద్రగిరీష్, డా.డిఆర్.శ్యాంసుందర్ రావు, డీ.హెచ్.ఏ.టీ ట్రస్ట్ సహ సమన్వయకర్త కట్టా ప్రభాకర్ పాల్గొన్నారు.

# నాగ పోచమ్మ దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ



**మౌలాలి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్–2 శ్రీ నాగ పోచమ్మ దేవాలయం – 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్లు అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ ఫేజ్–2 నాగ పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు సదానందం, సెక్రటరీ వంజరి ప్రవీణ్, రాజిరెడ్డి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకు కలిసి పని చేద్దాం

### జాతీయ బిసి సంక్షేమ సంఘం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగన్నాథం

**తిరుపతి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో వెనుకబడి ఉన్న బీసీల అభివృద్ధి కోసం బీసీల హక్కుల సాధనకై కలిసి పనిచేద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలూరు జగన్నాథం అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని కి ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు బీసీ సంఘం రాష్ట్ర ఇంచార్జి నూకాలమ్మ అధ్యక్షతన బీసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలాగే బీసీలు అభివృద్ధి కోసం పాటుపడే ఎవరైనా ఈ సంఘంలో చేరవచ్చని అలాగే భవిష్యత్ కార్యాచరణ కోసం బీసీలు అన్ని




రంగాలలో అభివృద్ధి కోసంప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ సంఘం బోలోపేతానికి గతంలో ఎన్నో పోరాటాలు చేశామని వాటి ఫలితమే రాజకీయ పార్టీలు తగిన గుర్తింపును ఇచ్చాయన్నారు.భవిష్యత్తులో అభివృద్ధి కోసం అన్ని కులాలను కలుపుకొని సంయుక్తంగా బీసీలు హక్కుల కోసం,రిజర్వేషన్లు కోసం పోరాడాల్సింది ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం బీసీల బలం అంతంత మాత్రంగానే ఉందని, రాష్ట్రంలో జిల్లాలో ఉన్న అన్ని కులాల యువతను, ఉద్యోగస్తులు, మేధావులు,కళాకారులు,కవులు ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వేలూరు జగన్నాథం. కోఆర్డినేటర్గా, పిబి.లక్ష్మీ ప్రసన్న కుమార్, మూడు జిల్లాల మహిళ కోఆర్డినేటర్ గా ఎం,దేవి,తిరుపతి జిల్లా అధ్యక్షులు,తురక.అమర్నాథ్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్,తిరుపతి జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావు, తిరుపతి జిల్లా సంయుక్త కార్యదర్శిగా నీలం వెంకటేశ్వర్లు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి యువతను నాయకుడుగా తయారు చేయాలనుకుంటున్న జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప మండల పూజ



**అంబర్ పేట, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** న్యూనల్లకుంట అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం అయ్యప్పస్వామి వార్షిక మండలపూజ, సహస్ర కలశాభిషేక మహోత్సవం, అయ్యప్పస్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. తూములూరి శంకర రాం గురుస్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు వేద ఆశీర్వచనం, మధ్యాహ్నం తీర్థ, అన్నప్రసాద వితరణ జరిగింది. అనంతరం అయ్యప్పస్వామి మహాపడిపూజను నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చిలుకా నగర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం 2025 కాలమానాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్పొరేటర్ గీత ఆవిష్కరించారు. అనంతరం కార్పోరేటర్ ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలక్షన్లో బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం సభ్యులు ఇచ్చిన మాట ప్రకారంగా వారి పూర్తి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలుపుకు సహకరించారని పేర్కొన్నారు, అదేవిధంగా వారి అభ్యర్థన మేరకు బీరప్ప గడ్డలోని కుమ్మరి సంఘం స్థలంలో నూతన భవనం ఏర్పాటు చేయాలన్న వారి అభ్యర్థనను వీలైనంత త్వరలో వారికి భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌకొండా జగన్, బింగి శ్రీనివాస్, మార్కా శీను,శ్యామ్ బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భానుచందర్, కోశాధికారి కుమార్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీలం కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ సాయం



**వలిగొండ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన చిత్తాపురం ప్రాదేశిక సభ్యులు నీలం లలిత భర్త నీలం బాబురావు చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా సమాచారం తెలిసిన వెంటనే ఫోన్ కాల్ ద్వారా ఆ కుటుంబాన్ని పరామర్శించి అక్కడికి ఏ జె ఆర్ టీం ని పంపించి వారి కుటుంబ సభ్యులకి, (ఏజె ర్ ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పుల్లగూర్ల లింగారెడ్డి, ఎర్ర బిక్షపతి, వల్లమల్ల నరసయ్య, నీలం సుమన్, ఎర్ర మచ్చగిరి, సంగిశెట్టి బిక్షపతి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆశలు చిగురించేనా..!

### ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



**వలిగొండ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరేది ఎప్పుడో అని ఉద్యమకారుల ఆశలు అడియాసలేనా అని అనేకమంది ఉద్యమకారులు ఇప్పటికే చనిపోయారని మరికొంతమంది రోడ్డుమీది అడ్డా కూలీలుగా బ్రతుకుతున్నారని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని సాధించడం అంటే త్యాగాలు చేసిన ఉద్యమకారులను మరిచిపోవడం దుర్మార్గమని ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదని మరి అలాంటప్పుడు ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదని ఓడించామని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరుస్తామని చెప్పడంతో ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో భాగస్వాములమైన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఆయన అన్నారు.

# కురుమల్లో రాజకీయ చైతన్యం పెరగాలి

- యువత అన్ని రంగాలలో ముందడుగు వేయాలి
- జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్ కురుమ



**వరంగల్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** వరంగల్ కురుమ పెళ్లి పందిరి ఆధ్వర్యంలో ఆదివారం బ్లూబెల్ హైస్కూల్లో దీపావళి పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్లూబెల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అజయ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ సమాజం గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వివరించడం జరిగినది. నేను కురుమ కుటుంబంలో పుట్టినందుకు ఎంతో గర్వపడుతున్నాను. కురుములు పడే బాధలు అన్నీ నాకు తెలుసు. కురుమ సమాజానికి రాజకీయంగా న్యాయపరంగా రావలసిన హక్కులకు దూరమయ్యారని, ఇప్పటికైనా అన్ని రంగాల్లో కురుమలు రాణించాలని ఆకాంక్షించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ 1970 ఎస్ ఎన్ టి లో కురుమలు ఉన్నారు. 1970 తర్వాత బీసీ బీ' లో చేర్చడం వలన కురుమలు అన్ని రంగాలలో వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎస్ ఎన్ టి సాధనకై ప్రతి కురుమ బిడ్డ అన్ని రంగాలలో ఎదిగి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్ మిమిక్రీతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమ కన్వీనర్లు మాట్లాడుతూ కురుమ కులం అభివృద్ధి కోసం మేము చేసే కార్యక్రమాలకు కురుమలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లూ బెల్స్ హై స్కూల్ లో దండు విజయలక్ష్మి, అజయ్ కుమార్ కన్వీనర్లు మండల నరసింహా రాములు, ముదిగిరి ఓదేలు, అన్న రాజు ముదిగిరి సమ్మయ్య, కంచ సంపత్, దండు కృష్ణ, సాగర్, మండల సీతారాములు, నరిగె శ్రీను, చిగిరి కుమారస్వామి, దయ్యాల సుధాకర్, గుండ ఎలేష్, జీనుక రవి పురస్కారం గ్రహీతలు కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దొంగతనం కేసుల్లో ఐదుగురి అరెస్ట్



### రెండు లక్షల యాభై వేల సొత్తు రికవరీ

### డీఎస్పీ వెంకటేశ్వరరావు

**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** జిల్లా వ్యాప్తంగా పలు దొంగతనాలు కేసులలో ఐదు మంది నిందితులను అరెస్ట్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల్లో దొంగతనాలు చేసిన ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.ఖిల్లా గణపురంలో బంగారు షాపులో దొంగతనం జరిగిందని కేసు నమోదు కాగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని విచారించగా అతను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అదే మండలంలో పలు కేసులకు సంబంధించిన కేసులను విచారించగా తాను దొంగతనం చేసినట్లు తెలిపాడు. దొంగతనం చేసిన వస్తువులను పెద్ద మనుషుల ద్వారా పంచనామ నిర్వహించి సొత్తను రికవరీ చేసినట్లు తెలిపారు.గోపాల్ పేటలో అంతర్ రాష్ట్ర దొంగలు కొన్ని ప్రదేశాలలో పందులను ఉన్న స్థలాలను తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి ఒకరు, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తులు ఇద్దరు నిఘా చేసి రాత్రి సమయంలో పందులను ఎత్తుకొని బెంగళూరులో అమ్ముకోవడం జరిగిందన్నారు. వారిని కూడా పట్టుకున్నట్లు తెలిపారు.పెబ్బేరులో సెల్ ఫోన్ దొంగతనం కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదే సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించి వెళుతున్న క్రమంలో పెబ్బేరు సంత ప్రాంతంలో నలుగురు అనుమానంగా తిరుగుతున్నారనీ సమాచారంతో వారిని పట్టుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి సెల్ ఫోను ఆటో రికవరీ చేశారు. వివిధ మండలాల్లో జరిగిన దొంగతనాల కేసుల్లో దాదాపు రెండున్నర లక్ష రూపాయలు సొత్తు రికవరీ చేసినట్లు తెలిపారు.ఖిల్లా ఘనాపురం గోపాల్పేట్, పెబ్బేరు పోలీసులు పలు దొగతానలు చేసిన నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అరెస్ట్ చేశారని డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. దొంగతనం కేసులను ఛేదించిన పోలీసులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ రాంబాబు, ఖిల్లా ఘణపురం ఎస్ఐ సురేష్ గౌడ్,గోపాల్ పేట ఎస్ఐ నరేష్, పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి,వనపర్తి టౌన్ ఎస్ఐ,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** శ్రీరంగాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 1983-84 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 40 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల అందరూ కలిసి అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.శ్రీ రంగనాయక స్వామి సన్నిధిలో రంగనాయక స్వామిని దర్శనం చేసుకుని శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి, అనంతరం పెబ్బేరు సహారా ఫంక్షన్ హాల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించినటువంటి గురువులను అందరిని ఆహ్వానించివారిని శాలువాపూలమాలతో,పాటుజ్ఞాపికలుఇచ్చి ఉపాధ్యాయులను సన్మానించి వారికి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకుంటూ వారు కలవడం శుభ సూచకమన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఈ వివిధ హోదాలలో అత్యున్నతంగా అభివృద్ధి పథంలో ఉండి ఈ కార్యక్రమాన్నిఏర్పాటుచేయడంజరిగినది. ఈ కార్యక్రమంలో వారి గురువులైన శివన్న, సూర్యనారాయణ, బుచ్చన్న, వెంకటరామిరెడ్డి, సూర్యనారాయణ, వరదరాజులు, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, సుగుణబ్రహ్మం, రాఘవాచారి, రంగస్వామి ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో సన్మానిస్తూ వారి చిరస్మరణీయ గుర్తులను గుర్తుచేసుకొని ఆనందంతో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు అందరిని ఒక తాటిపైకి తీసుకు వచ్చినటువంటి ఆర్ కురుమూర్తి అనిత లక్ష్మికి పూర్వ విద్యార్థులు కలిసి వారికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిరుపతయ్య గౌడు, ఎన్ వెంకటేష్ గౌడ్,డాకేష్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ,ఎం వెంకటయ్య యాదవ్,గోవిందు నాయుడు, అనిత,లక్ష్మీ, ఉమాదేవి, వరలక్ష్మి, కోటేశ్వరి, అనురాధ, ఆంజనేయులు, ఆంజనేయులు గౌడ్,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివా నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

### అభినందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి. డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక నగర్ డివిజన్ పరిధి శివా నగర్ ఫేస్ 2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడింది. వారు ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులకు శాలువాలు కప్పి ఎమ్మెల్యే అభినందించారు. కాలనీ సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుక రావాలని వాటి పరిష్కారానికి తప్పకుండ కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్ చారి, ప్రెసిడెంట్ ఎన్.రంజిత్, వైస్ ప్రెసిడెంట్ఎస్. మల్లేశ్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఒ.ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ బి.బ్రహ్మచారి, ట్రెజరర్, ఎస్.వినోద్ కుమార్, జాయింట్ ట్రెజరర్, ఎన్.నవీన్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కే.సాయి మల్లేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, జి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఎన్.నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఎన్.వెంకటేశ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్, డి.వెంకటేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు ఉన్నారు.

## బండారి దయానంద్ యాదవ్ కు ఉద్యోగపతి అవార్డు



**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పారిశ్రామికవేత్త, సెక్యూరిటీ ఏజెన్సీ(ఎస్.డీ.ఎస్.ఎం.సీ) గ్రూప్ చైర్మన్ బండారి దయానంద్ యాదవ్ కు ఉద్యోగపతి అవార్డు-24ను తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాపారవేత్త రతన్ టాటా 86వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సరస్వత పరిషత్తులో ఏర్పాటు చేసిన ఉత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డును ప్రధానం చేశారు. సమాజంలోని నిరుపేదలకు విద్య కోసం స్కాలర్షిప్లు, నిరుద్యోలకు ఉద్యోగాలు, ఆకలితో ఉన్నవారికి ఆహారం, అందజేసి ఎన్నో సంవత్సరాలుగా అవార్డులు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, డాక్టర్ రవితేజ, ఇట్టా ఉదయశ్రీ, డాక్టర్ దివ్య, శోభా తదితరులు పాల్గొని బండారి దయానంద్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

### ఎంఆర్ కళ్యాణిని అభినందించిన కళాశాల సిబ్బంది



**మల్కాజిగిరి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ కు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరికి చెందిన బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎంఆర్ కళ్యాణి ఎంపికయిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలిపారు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే అరుదైన అవకాశం తమ విద్యార్థికి రావడం పట్ల సంతోషం మేకపరిచారు. మహారాష్ట్ర లోని జలగావ్ లో నవంబర్ 12 నుండి 21 వరకు ప్రి రిపబ్లిక్ డే పేరెడ్ కోసం ఇచ్చిన శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనర్చినందున దేశరాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలలో పాల్గొనే అవకాశం లభించిందని ఆయన తెలియజేసారు. ఈ నెల 30న శిక్షణ కోసం ఢిల్లీ బయలు దేరనున్న కళ్యాణి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బండి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జగన్, డాక్టర్ ప్రదీప్, హరిత, కళ్యాణికి శాలువా కప్పి సన్మానించారు. ఖర్చుల నిమిత్తం, కళాశాల సిబ్బంది ఆర్థిక సాయం అందచేశారు.



బాగ్ అంబర్ పేట బతుకమ్మకుంటకు చెందిన స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):*

## బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులుగా కే.రాజేశం



**ధర్మపురి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో ఆదివారం బాబు జగ్జీవన్ రావు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో ముఖ్య సలహాదారుగా బొల్లి స్వామి, అధ్యక్షులుగా కాంపెల్లి రాజేశం,ఉపాఅధ్యక్షులుగా గాజుల రాజేష్, ప్రధానకార్యదర్శిగా సుంచు ప్రశాంత్,సంయుక్త కార్యదర్శిగా బెక్కం అంజయ్య, కోశాధికారిగా కనగర్తి ప్రసాద్, ప్రచారకార్యదర్శిగా ఎదుల్ల నరేష్, కార్యవర్గ సభ్యులు గద్దల రాకేష్, బొల్లి లక్మన్, జేరిపోతుల రజినీ, ఆరెల్లి దేవదాస్, కాంపెల్లి చిన్న రాజయ్య, గాజుల నరేష్, కాంపెల్లి మల్లేష్, జేరిపోతుల కిరణ్, జేరిపోతుల కళ్యాణ్, సుంచు అఖిల్, గాజుల దినేష్ లను ఎన్నుకున్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కేసులు తప్పవు

### న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నిఘా విలేఖరితో మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లల్లో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిబుల్, రాష్,రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతో పాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## శ్రీ లక్ష్మీనరసింహా చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

### ప్రత్యేక ప్రతిభావంతులకు బహుమతులు




**తిరుపతి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** వివిధ రకాలుగా సాయం చేసిన వారికి సత్కారం, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ఘన సన్మానం చేసిన ఘనత శ్రీ లక్ష్మీనరసింహా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సైదమ్మ(శైలజ)కు దక్కుతుందని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, మానవత సంస్థ తిరుపతి శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి సుకుమార్ రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక యూత్ హాస్టల్లో శ్రీ లక్ష్మీ నరసింహా చారిటబుల్ ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తమ సంస్థకు హితోదికంగా సాయం చేసిన వారికి సైదమ్మ (శైలజ) చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేక ప్రతిభావంతులకు శైలజ అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఆమె అంగవైకల్యంతో ఉన్న ఆమె చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయమని, ఆ భగవంతుని ఆశీస్సులు ఆమెకు మెండుగా ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శైలజా సేవలను ఆదర్శంగా తీసుకుని నేటి యువతీ యువకులు మార్గదర్శకంగా నిలవాలన్నారు. డాక్టర్ నారాయణస్వామి, కీర్తన, ఎస్సై పి సుమతి, డా.శిరీష,కొమ్మే రేవంత్ సాయి యాదవ్, రవ్వ శ్రీనివాసులు, హేమాక్షిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన ఇందు, రజియా, కకోన్ భయ్యా, గుప్తా,లక్ష్మమ్మ, ఇంద్రాణి, జనార్ధన్, మదప్ప, భాను ప్రకాష్, మహేష్, వీణ, దుర్గా, ప్రియాంక, రాజేష్ కుమార్, సెల్వా, గౌరీ తదితర విజేతలకు శైలజ బహుమతులు అందజేశారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

- 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఈ వ్యవహారం గత రెండు సంవత్సరాల నుండి జరుగుతుందని పోలీసులు వెల్లడి

**మద్దూర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** చోరీకి పాల్పడ్డ ద్విచక్ర వాహనాలను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చైతన్య పురి పోలీస్ స్టేషన్లో ఆరు నెలల క్రితం బుల్లెట్ బైక్ దొంగతనం జరిగిందని గాదె రంజిత్ పిర్యాదు మేరకు రాచకొండ క్రైం బ్రాంచ్ సీ ఐ గురు ప్రసాద్ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అందులో భాగంగా సీసీ కెమెరాల్లో నిర్లిప్తమైన ఆధారాల ప్రకారం దొంగను గుర్తించి విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకోగా,



దొంగిలించిన బుల్లెట్ బైక్ ఆచూకీ తెలుపమనగా చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిది నుండి 140 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామానికి తీసుకొని రాగా బైక్ వివరాలు అడుగుతూ ఉండగా అదే గ్రామానికి చెందిన రాజుకు ఇచ్చినట్లు తెలిపాడు. ఇంకా ఎక్కడైనా బైకులు దొంగిలించావ అని పోలీసులు గట్టిగా విచారించగా మరో 25 బైకులు దొంగిలించి రాజు అనే వ్యక్తికి ఇచ్చి వివిధ గ్రామాల వ్యక్తులకు విక్రయించినట్లు దొంగ ఒప్పుకున్నాడు.నిడ్జింత గ్రామానికి చెందిన రాజు విక్రయించిన బైకులు వివరాలు అడిగి తెలుసుకోగా బైకులు తీసుకున్న వ్యక్తులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా 25 ద్విచక్ర వాహనాలను నిడ్జింత గ్రామానికి తీసుకొచ్చి పోలీసులకు అప్పగించారు. చోరీ ద్విచక్ర వాహనాలను రాచకొండ పోలీస్ కమీషనరేట్ సీ ఐ ఆదేశాల మేరకు ప్రైవేటు వాహనాల్లో హైదారాబాద్ కు తరలించచామని పోలీసులు వెల్లడించారు. నిడ్జింత గ్రామానికి చెందిన రాజు హైదారాబాద్ గోల్కొండ పాఠశాలలో చదువు కుంటున్న సమయంలో ఈదొంగ పరిచయం అయ్యాడని, హైదరాబాదులో ఈ బైకులను దొంగిలించి వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులకు విక్రయించడం గత రెండు సంత్సరాలుగా ఈ వ్యవహారం అంతా సాగుతుందని పోలీసులు వెల్లడించారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తామని హైదరాబాద్ రాచకొండ క్రైమ్ పోలీసులు తెలిపారు.

# నేడు కలెక్టరేట్ లో దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**కోరుకొండ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం డిసెంబర్ 30 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్ర వరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. విజయవాడలో రెవిన్యూ శాఖ మంత్రి నిర్వహించే రెవిన్యూ ప్రాంతీయ సదస్సుకు కలెక్టర్ జాయింట్ కలెక్టర్ హాజరుకానున్న దృష్ట్యా జిల్లా రెవిన్యూ అధికారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. డి ఆర్వో, ఇతర జిల్లా అధికారులు సోమవారం మధ్యాహ్నం వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి లో అర్జీలను క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు వర్షంత్, కార్తిక్ ఎంపిక




**గన్నవరం, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** జనవరి 6 నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 17 ఛాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు జట్టు శిక్షకులు ధనియాల నాగరాజు ఆదివారం తెలిపారు. కృష్ణా జిల్లా కార్యదర్శి నాగం సతీష్ బాబు ప్రోత్సాహంతో విజయవాడ వశిష్ట కళాశాలకు చెందిన శాబర్ వ్యక్తి గత విభాగం లో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి తుది పోరు లో రజత పతకం సాధించిన వర్షంత్ (కానూరు) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నాగరాజు తెలిపారు. అలాగే కంచికచర్ల ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న యం యన్ యల్ కార్తీక్ ఫోయిల్ వ్యక్తిగత విభాగంలో కాంశ్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ధనియాల తెలిపారు. అలాగే బాలుర ఇప్పీ టీమ్ విభాగంలో కాంశ్య పతకం, శాబర్ బాలికల విభాగంలో కాంస్య పథకం, బాలికల ఫోయిల్ విభాగంలో కాంశ్య పతకాలు సాధిందించినట్లు ఆయన తెలిపారు. కాగా శాబర్ బాలికల జట్టులో బి.దుర్గ, యన్. తనూజ కే.ధరణి ఏ.లిఖిత, ఫోయిల్ బాలికల జట్టు లో పి.కీర్తి, ఓ.దేవి శ్రీవిద్య,వి సారిక బాలుర జట్టులో ఓ వెంకటేశ్వర రాజ్, యం.యన్.యన్ కార్తిక్, పి వి పవన్ కుమార్, సుప్రీత్ కృష్ణ బాలుర జట్టులో ఏ. రెహన్ యం యశ్విన్ కే సన్నీ బి.చైతన్య కుమార్ లు ఉన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యదర్శి నాగం సతీష్ బాబు, ధనియాల నాగరాజు, గోగులముడి విజయ్ కుమార్ అభినందించారు.

# రామచంద్రాపురం బిజెపి అధ్యక్షులుగా జనార్దన్ నాయుడు




**రామచంద్రపురం, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** రామచంద్రాపురం మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్ ఆర్ కమ్మపల్లికి చెందిన నరసాని జనార్దన్ నాయుడుని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి చెప్పారు. మండల బిజెపి సర్వసభ్య సమావేశం ఆదివారం రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్ట దిగువన ఉన్న రాయలవారి మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా శ్రీ ధర్ బాబు,పర్యవేక్షకులుగా హరినాథ్ రెడ్డి వ్యవహరించారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా మండల పార్టీ అధ్యక్షుని ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. పార్టీలోని అన్ని విభాగాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి నూతన అధ్యక్షుడిగా ఎంపికైన జనార్ధన్ నాయుడు కృషి చేయాలని కోరుతున్నామన్నారు. రెండవసారి మండల బిజెపి అధ్యక్షుడిగా ఎంపికైన జనార్ధన్ ను అభినందించారు. ఈ సందర్భంగా జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ సీనియర్ల సూచనలు సలహాలు తీసుకుంటూ మండలంలో పార్టీని ముందుకు నడిపించడానికి కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి రెండవసారి బిజెపి మండల అధ్యక్షుడుగా ఎంపిక చేయటంలో కీలక పాత్ర పోషించిన జిల్లా కార్యదర్శి కాయం హరి నాద రడ్డి,వివిధ శ్రేణుల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు .అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి పాటుపడతానని, మోడీ నాయకత్వంలో దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న దని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్ డి ఏ కూటమి పెద్దల సహకారం కోరుతానని తెలియజేశారు. జిల్లా కిసాన్ మోర్చ్చ అధ్యక్షులు పభ్రాకర్ నాయుడు,బిసి జిల్లా పధ్రాన కార్యదర్శీ మునెయ్య, మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిరలో పేకాటరాయుళ్ల అరెస్ట్



**మధిర, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మధిర టౌన్ పోలీసులు సోమవారం మహాదేవపురం గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురు పేకాటరాయుళ్లను పట్టుకుని అరెస్టు చేసినట్లు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు.మహాదేవపురం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆ పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను పట్టుకొని,పేకాట ఆడుతున్న కనపర్తి నరసయ్య,కనపర్తి నారాయణ,ఎల్లయ్య జినుగు కృష్ణమూర్తి అనే సదర వ్యక్తులు దగ్గర నుంచి మూడు మొబైల్ ఫోన్లను, 1810 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కు క్యారం బోర్డ్ వితరణ




**తిరుపతి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** తిరుపతి ప్రెస్ క్లబ్ కు క్యారం బోర్డును అఖిల భారతీయ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు శంకర్ యాదవ్ వితరణగా అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, బాలచంద్ర,ఈసీ మెంబర్ నాగార్జున లకు ఆదివారం ఆయన క్యారం బోర్డ్ తో పాటు చెస్ బోర్డును అందించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ సభ్యుల ఆటవిడుపు కోసం క్యారం బోర్డును స్పాన్సర్ గా అందించామన్నారు. ప్రెస్ క్లబ్ కు తమ వంతు సహకరించడం ఆనందంగా ఉంది అన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు ఆడవిడుపు ఎంతో అవసరం అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, బాలచంద్ర, సహాయ కార్యదర్శి విజయ్,ఈసీ మెంబర్ నాగార్జున, ప్రెస్ క్లబ్ సభ్యులు శేఖర్,భాస్కర్, రాజేష్,సోహెల్, నరసింహ, భారతీయ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు శంకర యాదవ్, వారి సహాయక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జల క్రీడల కేంద్రంగా రాయలచెరువు అభివృద్ధి

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** యువతను,క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. రామచంద్రాపురం మండలం రాయల చెరువులో జాతీయ స్థాయి డ్రాగన్ బోటింగ్ పోటీలకు ఎంపికై శిక్షణలో వున్న రాష్ట్ర జట్టు క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయలచెరువు కట్ట వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి స్థానిక నాయకులతో కలిసి అధికారులు,సీ క్యాప్ అసోసియేషన్ చైర్మన్ ప్రదీప్ నాయుడు, నాయకులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. కడ్రాకారులను పరిచయం చేసుకుని,క్రీడా దుస్తులను, కిట్లను పంపిణీ చేసారు. అనంతరం డ్రాగన్ బోటింగ్ లో ఉపయోగించే పరికరాల గురించి,నీటిలో ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన చర్యలను గురించి సి క్యాప్ అసోసియేషన్ చైర్మన్ ప్రదీప్ నాయుడు ఎమ్మెల్యేకు వివరించారు.రాయల చెరువుకు మండల అధికారులు,కూటమి పార్టీల నాయకులుతో కలసి ప్రత్యేక,పూజలు చేసి, జల హారతి పట్టారు. రాయల చెరువులో డ్రాగన్ బోట్ లో తిరుగుతూ శిక్షణను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం యువతను క్రీడలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి లోకేష్ యువతను అన్ని



విధాల అభివృద్ధికి తేవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్ద చెరువు అయిన రాయలచెరువును క్రీడా ప్రాంతంగాను, టూరిజం హబ్ గా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. రాయలచెరువులో అన్ని పరిస్థితులు కలిసి వస్తే 2025 –26 సంవత్సరంలో జాతీయ స్థాయి జలక్రీడల పోటీలను నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసము కలగడమే కాకుండా శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని తెలిపారు. క్రీడలలో రాణిస్తే ఉన్నత విద్యలో, ఉద్యోగాలు పొందటంలో మంచి అవకాశం కలుగుతుందని వివరించారు. సి క్యాప్ అసోసియేషన్ చైర్మన్ ప్రదీప్ నాయుడు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నాని సహాయ సహకారాలతో,శాప్ చైర్మన్ రవి నాయుడు అండదండలతో రాయల చెరువులో డ్రాగన్ బోటింగ్ జాతీయ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు శిక్షణ ఏర్పాటు చేశామని చెప్పారు.50 మంది కడ్రాకారులకు 5 మంది కోచ్ లు శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు.రాయలచెరువు జల క్రీడల నిర్వహణకు ఎంతో అనువుగా ఉన్నదని తెలిపారు. అధికార అనధికారుల సహకారంతో ఈ ప్రాంతంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి క్రీడలకు పెద్దపీట వేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాశీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరా,వివిధ శాఖల అధికారులు,తిరుపతి పార్లమెంటరీ నాయకులు శ్రీధర్ వర్మ,మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి,కొట్టే నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు,ఆరి లీల మోహన్, కోరా హరి ప్రసాద్, పసుపులేటి విజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, త్యాగరాజులు, బాదూరు ధనుంజయులు, మల్లంపల్లి చిరంజీవి, రవికుమార్, నాదముని యాదవ్, సి క్యాప్ అసోసియేషన్ బృందం, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ ఈ టెక్నోలో వార్షికోత్సవ వేడుకలు







**కరీంనగర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను ఉత్సాహం రెట్టింపు అవుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం అన్నారు. కొత్తపెల్లి లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్రరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం నింపాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభించడమే కాకుండా అవకాశాలు కూడా మెరుగుపడతాయని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వైభవాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. నేటి సమాజంలో సమయాభావం వల్ల చాలావరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోతున్నారని కానీ ప్రతి ఒక్కరు ఇందుకు సమయం కేటాయించి వాటిలోని మాధుర్యాన్ని స్వీకరించినట్లయితే కార్యకలాపాలు హుషారుగా కొనసాగించవచ్చని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వైభవాన్ని చాటి చెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నిధులను కేటాయిస్తూ కళలను పెంపొందిస్తున్నారని తెలిపారు. నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రణాళికలు రూపొందించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేయడం చాలా గొప్ప విషయమని, ఇతర విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల నృత్యాలు, నాటికలు, గేయాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** సనాతన ధర్మాన్ని ప్రతి ఇంటికి భజన మండలి సభ్యులు తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి ఆధ్యాత్మిక శోభ మరింత ఉట్టిపడేలా నగర సంకీర్తన జానపద వృత్తి కళాకారుల సంఘం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. జానపద వృత్తి కళాకారుల సంఘం జాతీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఎన్నుకుంది.ఈ నేపథ్యంలో జాతీయ కమిటీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆయన నివాసంలో కలిసి సన్మానించింది. 2022 నుంచి హిందూ ధర్మప్రచార పరిషత్ లో కొత్త భజన మండళ్ళ నమోదును చేస్తామని టిటిడి ఉత్తర్వులు ఇచ్చినా అమలు పరచడం లేదని జానపద వృత్తి కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ధర్మప్రచార పరిషత్ లో రెండు లక్షల మంది సభ్యత్వం ఉందని కావున డిపిపి కార్యనిర్వాహక వర్గంలో తమకు ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన కోరారు. జాపపదవృత్తి కళాకారుల సంఘంకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సనాతన ధర్మాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని భజన మండళ్ళ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సనాతన ధర్మాన్ని ప్రజలకు చేరవేసేందుకు ఉప ముఖ్యమంప్రవన్‌కళ్యాణ్,ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడులు కృతనిశ్చయం తో ఉన్నారని ఆయన తెలిపారు. జానపద వృత్తి కళాకారుల సంఘం సమస్యలను టిటిడి ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామనిఆయనహామిఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారు నరసింహులు నాయుడు, కార్యదర్శి మునేంద్ర, ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శినారాయణ, నాగమల్లెలు, నగేష్,మహదేవ రావు,రవిచంద్రా రెడ్డి,జయప్ప, అంజలయ్య, వెంకటలక్ష్మి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం

## సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి వర్గం ఎన్నిక

**వైరా, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడేపూడి భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి వర్గం తొమ్మిది మందితో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. డివిజన్ కార్యదర్శి వర్గంలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చ మణి ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి



భూక్యా వీరభద్రం తెలిపారు. డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భవిష్యత్ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలకు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించినట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. డివిజన్ మహాసభ నిర్వహించిన సింగరాయపాలెం గ్రామ శాఖకు డివిజన్ కమిటీ అభినందనలు తెలిపారు.

## మహేందర్ కు గౌరవ డాక్టరేట్

- ఏషియా ఇంటర్నేషనల్ కార్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ ఫ్రమ్ యూఎస్ఏ
- డాక్టరేట్ లు ఎంతవరకు నిజం అన్నది అనుమానాస్పదంగా మారింది.




**చిలుకా నగర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** గత 16 సంవత్సరాలుగా హెల్త్ కేర్ సర్వీసెస్, సోషల్ సర్వీసెస్, యూత్ డెవలప్మెంట్ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిలుకానగర్ డివిజన్ నివాసి అల్లిబిల్లి మహేందర్ కు ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఫ్రమ్ యూఎస్ఏ, డాక్టరేట్ ను సిటీ కల్చరల్ ఆడిటోరియంలో అందజేశారు. గత 16 సంవత్సరాలుగా అల్లిబిల్లి మహేందర్ పార్టీలకతీతంగా హెల్త్ కేర్ సర్వీసెస్, సోషల్ సర్వీస్ కార్యక్రమాలతో పాటు యూత్ డెవలప్మెంట్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఫ్రమ్ యూఎస్ఏ డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సమాజ సేవ చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందలడానికి వచ్చిన గౌరవ డాక్టరేట్ అని పేర్కొన్నారు. యువత సమాజ సేవ కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### టిపియుఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** జగిత్యాల పట్టణ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టి పి యు ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,రాష్ట్ర భాధ్యులు అయిల్నేనీ నరేందర్ రావు,ఓడ్నాల రాజశేఖర్,రాజేంద్ర ప్రసాద్, రొట్టె శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు దేవయ్య,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు, జయ శ్రీ,డా.ప్రదీప్ చంద్ర,మహిపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సులో ప్రసవం: తల్లి బిడ్డ క్షేమం



**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** 108 అంబులెన్సులో మహిళ ప్రసవించిన సంఘటన పెబ్బేరు మండల పరిధిలో చోటు చేసుకుంది. పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రేణుకకు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చేశారు.చిన్నంబావి 108 సిబ్బంది అంబులెన్స్ తో రేణుక ఇంటికి చేరుకొని పెబ్బేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది.ఈమెకు ఇది మూడో సంతానం.పురిటి నొప్పులు పడుతున్న రేణుక ప్రసవించడానికి టెక్నీషియన్ శ్రీధర్,పైలెట్ రాఘువేంద్ర తగిన చర్యలు తీసుకున్నారు.తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.ప్రసవం అనంతరం తల్లి బిడ్డను పెబ్బేరు పిహెచ్ సీకి తరలించారు.రేణుక కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



**వేములవాడ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 190వ రోజు సందర్భంగా రమ్య గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్రాయ్ మౌర్య, సహకారాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 30మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు మీ వంతు సహయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి రాజేష్, రమ్య, రాజకొండ రాజు, భూమేష్ గౌడ్, తేజశ్వి, తదితరులు పాల్గొన్నారు.




కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ లో జరిగిన అనువల్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్.
*–కరీంనగర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):*



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు రావాల్సిందిగా సీఎంను ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తికి సీఎం విచ్చేసే తేదీని త్వరలో ఖరారు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఆహుతులను అలరించిన కూచిపూడి స్వర్ణోత్సవాలు

**ఒకే వేదిక మీద 2,500 మంది కళాకారులతో మహా ప్రదర్శన**





**విజయవాడ, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలలో మూడవ రోజు ఆదివారం ఆహుతులను అలరింప జేశాయి. ముందుగా 2500 మంది కళాకారులతో ఒకే వేదిక మీద మహా బృంద నాట్యం ప్రదర్శించారు.వందే వందే వాణి భవాని (హంస ధ్వని రాగం ఆది తాళం), రాజ గోపాలం రాధాలోలం (పూరీ కళ్యాణి రాగం, ఆదితాళం) అంశాలను ప్రదర్శించారు. అనంతరం వేదవల్లి ప్రసాద్ బృందం ఆధ్యాత్మిక రామాయణ కీర్తన(రాగ మాలిక ఆదితాళం)ప్రదర్శించారు. సీతాలక్ష్మి ప్రసాద్ బృందం (కొత్తగూడెం)కృష్ణ జనన శబ్దం (మోహన రాగం, ఆదితాళం). బుడిబుడి నడకల (మోహనరాగం, ఆదితాళం) లను, కనకదుర్గ బృందం (హైదరాబాద్) తిల్లాన (ధనశ్రీ రాగం, ఆదితాళం.)ను, అన్నమయ్య మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజ్ (హైదరాబాద్) బృందం బ్రహ్మాంజలి :(రాగమాలిక, ఆదితాళం).

## తనుజా కామేశ్వర్‌కు హ్యాట్రిక్ స్వర్ణాలు

**ముగిసిన తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్**

**ట్రోఫీలు అందజేసిన జయేష్ రంజన్**



**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఘనంగా ముగిసింది. హుస్సేన్ సాగర్‌లో నాలుగు రోజుల పాటు అలరించిన పోటీల్లో హైదరాబాద్ ఉద్భవ్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు అమ్మాయిలు తనుజా కామేశ్వర్, దీక్షిత కొమరవెల్లి పతకాల మోత మోగించారు. ఆదివారం ముగిసిన ఈ టోర్నీలో తనుజ మూడు స్వర్ణాలతో హ్యాట్రిక్ సాధించింది. దీక్షిత కొమరవెల్లి ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్యంతో అత్యధికంగా నాలుగు పతకాలు కైవసం చేసుకుంది. పోటీల మూడో రోజే విజేతలు తేలిపోవడంతో ఆఖరి రోజు ఆయా స్థానాల్లో ఎలాంటి మార్పు లేకుండా టోర్నీ పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్(ఐఏఎస్), సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్(ఐఏఎస్) ముఖ్య?అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, చిన్నారుల్లో స్ఫూర్తి నింపే ప్రసంగం చేశారు.



## ఎస్ హెచ్ ఓ దురుసు ప్రవర్తనతో

# ట్రాన్స్ జెండర్ రాజీనామా




**ఎండలో నిలబడే ఉద్యోగం చేయాలని కూర్చో రాదనే ఎస్ హెచ్ ఓ ఆదేశాలు**

**అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులకు రాజీనామా పత్రం ఇచ్చి వెళ్లిపోయిన ట్రాన్స్ జెండర్**

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్ అసిస్టెన్స్‌గా బాధ్యతలు చేపట్టిన ట్రాన్స్ జెండర్స్(ట్రాన్స్ మేల్ అండ్ ట్రాన్స్ ఉమెన్)లో కొందరు పని ఒత్తిడి,కొంత మంది ఎస్‌హెచ్‌ఓ ల దురుసు ప్రవర్తన కారణంగా ఉద్యోగాన్ని వదులుకోడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నగర పోలీస్ కమిషనర్, పోలీసు ఉన్నతాధికారులు నగర ట్రాఫిక్ విభాగంలో 39మంది ట్రాన్స్ జెండర్ లను ట్రాఫిక్ అసిస్టెన్స్‌గా విధుల్లోకి తీసుకున్న విషయం తెలిసిందే. వారికి 15 రోజుల పాటు శిక్షణనిచ్చి హైదరాబాద్ కమిషనరేట్ పరిధి లోని వివిధ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను అలాట్ చేశారు. అయితే ఆయా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ట్రాన్స్ జెండర్స్‌కు పోలీస్ స్టేషన్ల పరిధిలోని కీలక చౌరస్తాలలో విధులను కేటాయించారు.గత కొద్ది రోజులుగా ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, హెూంగార్డులతో పాటు ట్రాన్స్ జెండర్లు ఆయా చౌరస్తాలలో ట్రాఫిక్ రాకపోకలను నియంత్రిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కొత్తగా విధుల్లో చేరిన ట్రాన్స్ జెండర్లతో దురుసుగా మాట్లాడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు తమకు కేటాయించిన చౌరస్తాలో నిలబడే విధులు నిర్వహించాలని, ఎస్ హెచ్ ఓ లు ఆదేశిస్తున్నట్లు, ట్రాఫిక్ లేని సమయంలో కూడా వారు అక్కడ ఉన్న అంబ్రెల్లాలో కూర్చోరాదని హుకుం జారీ చేస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో తోటి కానిస్టేబుళ్లు, హెూంగార్డులు అంబ్రెల్లా కింద నీడలో కూర్చుంటుండగా, ట్రాన్స్ జెండర్లు మాత్రం గంటల తరబడి ఎండలు నిలబడాల్సి వస్తుంది. టీఏల విషయంలో ఎటువంటి వివక్ష చూపరాదని, ట్రాన్స్ జెండర్‌ల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం కానీ, ప్రవర్తించడం చేయరాదని ట్రాఫిక్ ఉన్నతాధికారులు ముందుగానే ఎస్ హెచ్ ఓ లను ఆదేశించారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ట్రాన్స్ జెండర్లపై దురుసు ప్రవర్తన కొనసాగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అంబర్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ అసిస్టెన్స్‌గా విధులు చేపట్టిన పింకీ అనే ట్రాన్స్ జెండర్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయినట్లు తెలిసింది. తిలక్ నగర్ చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్ పింకీని నిలబడే ఉద్యోగం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో అంబ్రెల్లా కింద కూర్చోరాదని ఎస్ హెచ్ ఓ ఆదేశించినట్లు తెలిసింది. దీంతో ఉద్యోగంలో చేరిన రెండు రోజులకే పింకీ తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు లెటర్ రాసి ఇచ్చి వెళ్లిపోయినట్లు సమాచారం.ఈ విషయమై ట్రాఫిక్ ఉన్నతాధికారులను సంప్రదించగా.. వ్యక్తిగత కారణాలతో పింకీ రాజీనామా చేసి వెళ్లిపోయిందని తెలిపారు.



## విద్యార్థులకు... విలువలతో కూడిన విద్యను బోధించాలి

**• నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ 2024 ఉత్సవ్ • నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** అణు శక్తి కన్నా యువ శక్తి మిన్న అని, 2047 విజన్ లక్ష్యంగా యువత ముందుకు సాగాలని, స్వామి వివేకానంద చూపిన ఆదర్శ బాటలో యువత పనిచేస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల శ్రీ రామకృష్ణ పి జీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ 2024 ఉత్సవ్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం అన్నారు. చెడు అలవాట్లకు బానిసై మంచి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు ఎంపీ శబరి సూచించారు. ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్నాయని, అగ్రగామి దేశాలకు దీటుగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఇది యువత వల్లే సాధ్యం అని మరువవద్దని ఎంపీ శబరి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికీ వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని ఈ మంచి అవకాశం యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. నంద్యాల శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల్లో విలువలతో కూడిన విద్య అందించడం సంతోషంగా ఉందని, వారసత్వ రాజకీయంతో పాటు ఉన్నత చదువు, సంస్కారం, మనో ధైర్యం ఎంతో అవసరం అన్నారు. మా అమ్మ, నాన్నల దీవెనలతో ముందుకు సాగుతున్నానని, నంద్యాల జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరగాలని ఆమె కోరారు.

## సంక్రాంతికి.. తెలంగాణ నుండి ఏపీకి 2,400 బస్సులు

**అదనపు చార్జీల మోత ఉండదు**




**హైదరాబాదు, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** సంక్రాంతికి తెలంగాణ నుండి ఏపీకి 2,400 ప్రత్యేక బస్సులను ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాదు నుంచి ఆంధ్రప్రదేశ్ వెళ్లే వారి కోసం ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు తెలిపారు ఈ సర్వీస్ లు జనవరి 9 నుంచి 13 వరకు అందుబాటులో ఉండనున్నాయి. అదనంగా మరో 2,400 ల ప్రత్యేక బస్సులను నడుపుతామని ఈ సర్వీసులకు ఎలాంటి అదనపు చార్జీలు ఉండబోవని సంస్థ వెల్లడించింది.

## జనవరి 19న... ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర

**ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని**






**ఘట్‌కేసర్, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** జనవరి 19 నా ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర జరుపుటకు గ్రామ పెద్దలు నిర్ణయించడం జరిగిందని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మన్ ముల్లి పావని అన్నారు. ఆదివారం ఘట్కేసర్ గట్టు మైసమ్మ తల్లి జాతర జరుపుటకు మున్సిపాలిటీ ఆవరణలో ఛైర్మన్ భవాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఘట్కేసర్ గ్రామ పెద్దలు కుల సంఘాల నాయకులు, కుల వృత్తుల వారిని పిలిపించి జాతర జరుపుటకు తేదీ, సమయాన్ని నిర్ణయించడం జరిగిందని ఛైర్మన్ ముల్లి పావని తెలిపారు. జనవరి 19 తేదీ, ఆదివారం ఘట్కేసర్ గట్టు మైసమ్మ తల్లి జాతర జరుపుటకు పెద్దలు నిర్ణయించినట్లు వారు వివరించారు. ఘట్కేసర్ పట్టణ వాసులు అమ్మవారి జాతర భక్తి శ్రద్ధలతో జరుపుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం ముత్యాల యాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, బండారి ఆంజనేయులు గౌడ్, కడుపోల్ల మల్లేష్, ప్రధానకార్యదర్శి బార్ల రాధాకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరి యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఆలయం మాజీ ఛైర్మన్ చిత్తారి యాదవ్, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, బైండ్ల పూజారులు, కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరులో ప్రభుత్వ భూమి కబ్జా

**ఎమ్మెల్యే ఫిర్యాదు చేసిన గొర్ల కాపరుల సహకార సంఘం ప్రతినిధులు**



**వలిగొండ, డిసెంబర్ 29(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 409 శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రక్కన గల ప్రభుత్వ భూమిని శ్రీ మల్లికార్జున స్వామి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. 409 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమ దారుల నుండి భూమిని కాపాడుట గురించి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆరూరు గ్రామ శివారులో గల గొర్రెల పెంపకం దారులు గొర్రెలు మేపుకొనుటకు వీలు లేకుండా పక్క భూమి గల వారు అక్రమిస్తున్నందున ఇట్టి భూమిని ఆక్రమణ గురి కాకుండా చూడాలని గొర్రె పెంపకం దారుల సహకార సంఘం ఏ అధ్యక్షుడు కసిర బోయిన లింగయ్య యాదవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు జింకల వెంకటేశం, పాల సంఘం ఛైర్మన్ రెబ్బ సత్తయ్య, తుమ్మల శ్రీనివాస్, బుర్ర శ్రీశైలం, మర్రి అంజయ్య గడ్డల నరసింహ, జినుకల్ అంజయ్య, కదారు ఉప్పలయ్య, పెరబోయిన శివమల్లు, కసరబోయిన చిన్న అంజయ్య, కొత్త నవీన్, కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని అమలు చేసేందుకు బిజెపి కుట్రలు

**• భారత రాజ్యాంగాన్ని విమర్శించటం అంటే మహిళలను అగౌరవ పరచడమే • ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ**

**వైరా, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అంబేద్కర్ ను అగౌరవపరిచేలా పార్లమెంట్లో ఒక బాధ్యతగల హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంలో మహిళా హక్కులను అవమానించినట్లే అని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశం బొంతు సమత అధ్యక్షతన బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చేనాటికి వివిధ కులాలు, వివిధ జాతులు, వివిధ మతాలు వివిధ ప్రాంతాలు, అనేక సంస్కృతులు సంప్రదాయాలతో ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు దీర్ఘకాలికంగా ముందుచూపుతో వివిధ దేశాల అనుభవాలను భారతదేశ ప్రజలను ముఖ్యంగా మహిళలు పట్ల సమానత్వాన్ని కాపాడేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం మార్చేయాలనే పద్ధతిని అవలంబించడం చాలా దుర్మార్గమని, రాజ్యాంగంలో మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలు, అభివృద్ధి కోసం పొందుపరిచిన సంస్కరణలు పాలకులు అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యం వల్లనే నేటికి మహిళలు అనేక దాడులు హింసలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయటం వల్ల ప్రజలకి ఉపయోగపడుతుందని, రాజకీయ కుట్రతో మనువాదాన్ని చొప్పించి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత మళ్లీ మనల్ని వెనక్కి తీసుకుపోయే ప్రమాద ఘంటికలు కనపడుతున్నాయని అన్నారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో భారత దేశంలో రాజకీయాధిపత్యాన్ని చలాయించాలని బిజెపి భావిస్తుందని, దేశ ప్రజలు అర్థం చేసుకొని బిజెపి తీసుకునే విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, నాయకులు బత్తుల ప్రమీల, కాంసాని మల్లికాంబ, తాటి కృష్ణకుమారి, మాడపాటి సుజాత, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన నేరేడ్మెట్ కార్పొరేటర్

**బీజేపీ సిద్ధాంతం ఈటల నాయకత్వం నచ్చి పార్టీలోకి వచ్చాను**



**మల్కాజిగిరి, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం నేరేడ్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీలో చేరారు. నెరేడ్ మెట్ సరస్వతి పంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీ సిద్ధాంతం మోడీ చేసిన అభివృద్ధి చూసి మేము పార్టీలో చేరడం జరిగిందని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని విదాల అభివృద్ధి వేగంగా జరుగుతున్నది అన్నారు. ప్రపంచంలో దేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజలు కూడ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని ఈటెల పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి లో చేరిన వారిలో ఉత్తమ్ రెడ్డి, అక్రమ్ సాయి, శ్యామ్, రమేష్, రాజు, ఆల్బర్ట్,రాజ్, మోహిత్, అజయ్, జాన్, జోషియా, రమేష్, సురేష్, ప్రమోద్, గ్రీజ, ఉమారాణి, ఆకాంక్ష, కలా, లక్ష్మి తదితరులు ఉన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com